బస్టాండ్‌లో తాగునీరు లేకపాయె..



బస్టాండ్ ఆవరణలో తాళం వేసి ఉన్న ఆర్‌ఓ ప్లాంట్

భువనగిరిటౌన్ : భువనగిరి ఆర్టీసీ బస్టాండ్‌లో తాగు నీటి కోసం ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్‌లో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గతంలో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్ పనిచేయకపోవడంతో దానికి తాళం వేసి వదిలేశారు. దీంతో భువనగిరి ఆర్టీసీ బస్టాండ్ నుంచి రాకపోకలు సాగించే వేల మంది ప్రయాణికులు తాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ప్రయాణికులు బస్టాండ్‌లోని దుకాణాల్లో వాటర్ బాటిళ్లను కొనుగోలు చేసి దాహం తీర్చుకుంటున్నారు. బస్టాండ్‌లో ప్రతి రోజు సుమారు రూ.3 వేల విలువ గల వాటర్ బాటిళ్లను విక్రయిస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వేసవిని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా సంబంధిత అధికారులు బస్టాండ్‌లో గల ఆర్‌ఓ ప్లాట్‌కు మరమ్మతులు చేసి ప్రయాణికులకు తాగునీటి అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

యాదగిరిగుట్ట రూరల్: నీళ్ల కోసం బోర్లు వేయించి నీరు పడకపోవడంతో ఆ బోరు గుంతలను పూడ్చకుండా అలాగే వదిలిపెడుతుండడంతో అవి ప్రమాదకరంగా మారుతున్నాయి. యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని అంజనాపురి కాలనీ సమీపంలో ఇటీవల వేసిన బోరు గుంతను పూడ్చకుండా వదిలేశారు. పూడ్చకుండా వదిలేసిన బోరు గుంతతో ప్రమాదం పొంచి ఉందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చి వేయించాలని పలువురు కోరుతున్నారు.



అంజనాపురి కాలనీలో పూడ్చకుండా వదిలేసిన బోరు బావి గుంత

ప్రభుత్వరంగ సంస్థల ఆస్తుల పరిరక్షణ అందరి బాధ్యత

రామన్నపేట : ప్రభుత్వరంగ సంస్థల ఆస్తుల పరిరక్షణ అందరి బాధ్యతని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి మధుసూదన్‌రావు అన్నారు. శుక్రవారం సర్నేనిగూడెం శివారులో ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రమాదాలు, నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్‌డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. పైప్‌లైన్‌కు దూరంగా విద్యుత్ స్తంబాలు నాటాలని, బోర్లు వేసుకోవాలని సూచించారు. కార్పోరేషన్ అమలు చేస్తున్న సజాగ్ ప్రహరీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్, సీనియర్ అపరేషన్ మేనేజర్ సోహంముల‌క్కర్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రైతు వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలి

ఆలేరురూరల్: రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకేఎంఎస్)జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడివయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. పంజాబ్‌లో రైతాంగం చేస్తున్న ఉద్యమాన్ని అణిచివేసేందుకు చేస్తున్న కుట్రలను నిరసిస్తూ శుక్రవారం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో కేంద్ర, పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈకార్యక్రమంలో న్యూ డెమోక్రసీ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, మావిడాల సోమయ్య, రాజయ్య, రాఘవరెడ్డి, పద్మ సుధర్శన్, బాబు, లక్ష్మయ్య, కొమరయ్య, వెంకటేష్, అంజయ్య, స్వామి, గోపాల్‌రెడ్డి, మధుసుదన్‌రెడ్డి, చంద్రయ్య పాల్గొన్నారు.

చేనేత సంక్షేమానికి అధిక ప్రాధాన్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం జరిగిన సిరిపురం చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చేనేత రుణాలను మాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందన్నారు. సంఘం అధ్యక్షుడు అప్పం రామేశ్వరం అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ డైరీచైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, పిల్లలమర్రి శ్రీనివాస్, ఎఎంసీ వైస్‌చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి మాజీసర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, మిర్యాల భాస్కర్ మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల శ్రీ తిరుమలనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారికి చక్రస్నానం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవుని తండా వాసులు బండ్లు, బోనాలతో స్వామి వారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర రెడ్డి పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బైసు రాజేష్ పీఏసీఎస్ చైర్మన్ బాల్ నర్సింహ, ఎంపీడీఓ రాజా త్రి విక్రమ్, ఎంపీఓ శ్రీ మాలిని, మాజీ సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్, మచ్చ బల్‌రామ్ గౌడ్, మల్లా గౌడ్ పాల్గొన్నారు.

భీమ్ యాత్రను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : మహనీయుల జయంతి ఉత్సవాలను పరిస్కరించుకుని మార్చి 5న చేపట్టిన భీమ్ యాత్రను జయప్రదం చేయాలని దళిత సంఘాల ఐక్య వేదిక నాయకుడు భట్టు రామచంద్రయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం జగ్జీవన్ రామ్ భవనంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, బండారు రవివర్ధన్ , సిరిపంగ శివలింగం ఇటుకల దేవేందర్ ,తొంట సత్యనారాయణ, దుబ్బ రామకృష్ణ, సిర్పంగ స్వామి, బసాని మహేందర్ పాల్గొన్నారు.

ముస్లింలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు

భువనగిరిటౌన్ : ముస్లింలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకుడు ఎండీ ఇస్మాయిల్, షేక్ మజహార్ పాషాలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రహదారి బంగ్లాలో ముస్లిం మైనార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ముస్లింలకు ప్రభుత్వం నుంచి ఏ పథకాలు అందించలేదు కాని స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ మాత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తు ఆర్భాటాలు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టి నాయకులు ఎండీ.అంజద్, డా. ఎండి. మజహార్, మసూద్, రహీం, బురాన్, బబ్లూ ఉన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

రాజాపేట : రైతుల నుంచి ప్ర భుత్వం సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ అన్నా రు. శుక్రవారం మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన పలువురు రైతులతో కలిసి సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ తహసీల్దార్‌కు విన తి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పోచ య్య, జస్వంత్, ఒగ్గు కరుణాకర్, ప్రభాకర్, ఉప్పలయ్య, లచ్చులు, పద్మ, బాలయ్య పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో శుక్రవారం ఇఫ్తార్‌విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరులోని మజీద్ ఎ నూర్ మసీదులో కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం నాగార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎండీ.ఖలీల్, ఎండీ.ఇబ్రహీం, ఎండీ.జానిపాషా, ఎండీ షాకీరోద్దిన్, జహంగీర్‌పాషా, అమీర్, అబ్బాస్, సలీమ్ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆలేరురూరల్ : రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన జై బాపు, జైబీం, జై సంవిధాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, బొజ్జ సంధ్యారెడ్డి, నీలం పద్మ, ఎజాజ్, వెంకటేశ్వరరాజు, అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, వనజారెడ్డి, తుంగ కుమార్, వెంకటస్వామి, సురేష్, ఎతీష్, అనిత, దీప పాల్గొన్నారు.

గుండాల : రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జై బాపు, జై భీం, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరి గౌడ్, జనగామ ఉపేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, రాజరత్నం, హరితాదేవి, నరేష్‌రెడ్డి, వేణుగోపాల్, కుమార్ పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న విప్ బీర్ల ఐలయ్య, నాయకులు

రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయం

వలిగొండ : రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలపెట్టిన జై బాపు, జై భిమ్ , జై సంవిధన్ విజయవంతం కోసం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో భీమా నాయక్, వాకిటి అనంత రెడ్డి, నూతి రమేష్,గరిసె రవి, పబ్బు ఉపేందర్ బోస్, పలుసం సతీష్, రేఖల ప్రభాకర్, గాడిపెల్లి యాదయ్య, సత్తి రెడ్డి పాల్గొన్నారు.

బీబీనగర్: మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు గోళి పింగళ్‌రెడ్డి, పోట్టోళ్ల శ్యామ్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో నాయకులు సత్తిరెడ్డి, బాలకృష్ణగౌడ్, ఆగమయ్య గౌడ్, రాజేష్‌బాబు, శ్రీనివాస్, నిఖిల్‌రెడ్డి, వాసుదేవ్ రెడ్డి, ప్రదీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైక్యత, సమగ్రత కాంగ్రెస్‌తోనే సాధ్యం

భూదాన్‌పోచంపల్లి : దేశ సమైక్యత, సమగ్రత కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ జిల్లా నాయకుడు తడక వెంకటేశం అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై బాపు, జైబీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు భారత లవకుమార్, పాక మల్లేశ్, డీసీసీ ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుక్క దానయ్య, మద్ది అంజిరెడ్డి, రేనిగుంట్ల లాలయ్య, శశికళ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై సంవిధాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొజ్జ సంధ్యారెడ్డి , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ప్రమోద్ కుమార్, తంగళ్లపల్లి రవికుమార్, జహంగీర్, గుర్రాల శ్రీనివాస్, ఎండీ సలావుద్దీన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీల అమలుపై పోరాడుతాం

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి

చౌటుప్పల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేసే వరకు పోరాడుతామని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కోసం బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజల నుంచి వినతులు స్వీకరణ కార్యక్రమాన్ని శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఇప్పుడు హామీల అమలును విస్మరిస్తుందన్నారు. మాయమాటలు ప్రజల వద్ద ఎక్కువ రోజులు పనిచేయవన్నారు. హామీలను అమలు చేయడం చేతగాక కాంగ్రెస్ నాయకులు పదేపదే బీజేపీపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి స్వీకరించిన వినతులను తహసీల్దార్, కలెక్టర్‌లకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, పట్టణ, మండల అధ్యక్షులు కడారి కల్పన, కైరంకొండ అశోక్, నాయకులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, బత్తుల జంగయ్య, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, ఊడుగు యాదయ్య, కడారి అయిలయ్య, కట్ట కృష్ణ, బండారు మహేందర్‌రెడ్డి, ఊదరి రంగయ్య, బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.



చౌటుప్పల్ : సమావేశంలో మాట్లాడుతున్న గంగిడి మనోహర్‌రెడ్డి

ఆరుగ్యారంటీల అమలులో విఫలం

సంస్థాన్ నారాయణపురం: ఆరుగ్యారంటీల అమలులో ప్రభుత్వ విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుజ్జ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం బీజేపీ ఆధ్వర్యంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్, కుకుదాల మహేందర్ రెడ్డి, ఎలిజాల శీను, భాస్కర నరసింహ, రఘు, నందగిరి జగత్‌కుమార్, సంపతి సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, ఎర్ర వెంకటేశం, మల్లె నరేందర్‌రెడ్డి, చాడ రాములు, అంజయ్య, యాదగిరి, నవీన్, శ్రీశైలం పాల్గొన్నారు.

వైభవంగా శంభులింగేశ్వరస్వామి కల్యాణం

రామన్నపేట : మండలంలోని వెల్లంకి శ్రీ శంభులింగేశ్వరస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం అర్ధరాత్రి శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. అర్చకులు పందిళ్ల విద్యాసాగరశర్మ, సుమంత్‌శర్మ ఆధ్వర్యంలో కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను సన్మానించార. నిర్వహించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. 1977-78 పదో తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో ఆలయ చైర్మన్ వనం సత్తయ్య, మాజీ సర్పంచ్‌లు తాళ్లపల్లి సత్తిరెడ్డి, పున్న నారసింహ, ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు బర్ల బాబురావు, తాటిపాముల శేఖర్‌గౌడ్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, రిటైర్డ్ డీఈ వనం అశోక్, పీఆర్



భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు

టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు మోటె సత్తయ్య కమిటీ సభ్యులు మొగిలి లింగయ్య, ఠాకూర్‌బల రాంసింగ్, తాటిపాముల స్వామి, రావీటి సతీష్, గంజి రంగయ్య, డి.శ్రీనివాస్‌రెడ్డి, ఇడెం రాధాశ్రీనివాస్, జువ్వగోని మధు, ఎడ్ల సత్తిరెడ్డి, కర్రె సంతోష్, పోచబోయిన జంగయ్య, గోదుమల సోమయ్య, దేవరకొండ ఉపేంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి : ఏఎస్పీ

భువనగిరిటౌన్ : రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని ఏఎస్పీ కంకణాల రాహుల్‌రెడ్డి అన్నారు. భువనగిరి ఏసీపీ పరిధిలో ఉన్న యాక్టివ్ రౌడీ షీటర్స్‌కు శుక్రవారం తన కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్ల గత రికార్డులను సమీక్షించి, వారి ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రౌడీ షీటర్ల కద



రౌడీ షీటర్ల గత రికార్డులను పరిశీలిస్తున్న ఏఎస్పీ కంకణాల రాహుల్‌రెడ్డి

లికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు. ఈ సమావేశంలో సీఐలు చంద్రబాబు, సురేష్ కుమార్, సంతోష్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం, ఎస్ఐలు కుమారస్వామి, లక్ష్మీనారాయణ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం



పాదయాత్రలో పాల్గొన్న చెరుపల్లి సీతారాములు, నాయకులు

రామన్నపేట : పాలకులు ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం సాగిస్తామని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. రామన్నపేట మండల సమగ్రాభివృద్ధి, ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాచైతన్య పాదయాత్ర శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. రామన్నపేట, సిరిపురం గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో వారు మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, డీలిమిటేషన్‌లో రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి నాయకులు బోయిని ఆనంద్, విజయ్‌భాస్కర్,సైదులు, హన్మంత్, రజిత, అంజమ్మ, సోములు, గణేష్, రాము, మల్లారెడ్డి, అంజయ్య, నాగేష్, ఉపేందర్, వెంకట్‌రెడ్డి, ఐలయ్య, సంతోష్‌రెడ్డి, స్వామి పాల్గొన్నారు.

పేదలకు రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఆలేరురూరల్ : పేదలకు రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ ఇక్బాల్, దూపటి వెంకటేష్, మొరిగాడి రమేష్, బాలరాజు, యాదగిరి, నరేష్, మహేష్, పరుశరాములు, విప్లవ్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

వలిగొండ : ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి కిష్టాఫర్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 21, 22న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాసభను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో పబ్బు లక్ష్మయ్య, గంగదారి సత్తయ్య, మంటి లింగయ్య, గంధమల్ల గోపాలు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, తుమ్మల సత్యనారాయణరెడ్డి, రాచమల్ల సత్తయ్య, ఎర్కల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఎం పోరుబాట

మోత్కూరు : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మండల కమిటీ



మోత్కూరు : వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సభ్యుడు దడిపల్లి ప్రభాకర్, పైళ్ల రాంరెడ్డి, కురుమేటి యాదయ్య, మెతుకు అంజయ్య, బండి రవి, వెండి యాదగిరి, పాటి శ్రీనివాసరెడ్డి, పిట్టల చంద్రయ్య, దడిపల్లి సైదులు, గుండు లక్ష్మి, సహారా, సావిత్రి యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో శుక్రవారం సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోనూరి నర్సిరెడ్డి, యాదవరెడ్డి, జి.శ్రీనివాసాచారీ, తుమ్మల నర్సిరెడ్డి, పెద్దులు, అమరేందర్, నర్సింహ పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. బీబీనగర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, శ్రీనివాస్, సత్తీష్, యాదమ్మ, రామచంద్రారెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, లక్ష్మణ్, బూరుగు కృష్ణారెడ్డి, ఎండి.పాష, దండ అరుణ్‌కుమార్, రాగీరు కిష్టయ్య, అవ్వారు రామేశ్వరి, బొడ్డు అంజిరెడ్డి, ధర్మారెడ్డి, బాతరాజు దశరథ, దాసు, ఆకుల ధర్మయ్య, ఉష్కాగుల శ్రీను, కందగట్ల ఆనంద్, చీకూరి ఈదయ్య, స్వామి పాల్గొన్నారు.

రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలి

భువనగిరి : రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని పీఏసీఎస్ చైర్మన్ మండడి లక్ష్మీ నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చందుపట్ల గ్రామంలో పీఏసీఎస్ వార్షిక మహాజన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సంవత్సరంలో కాలంలో సంఘానికి వచ్చిన ఆదాయం, ఖర్చులను వివరించారు. సమావేశంలో స భ్యులు మధుసూదన్‌రెడ్డి, మహేందర్, స్వామి, బాలమ్మ,వెంకటేశ్వర్లు, శంకరయ్య, వెంకట్‌రెడ్డి, లక్ష్మీ,మల్లారెడ్డి, సీఈఓ నల్లమాస రాములు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రాథమిక రైతు సేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో డీసీఓ శ్రీధర్, జిల్లా అడిటర్ రామనర్సయ్య, వైస్ చైర్మన్ గందమల్ల జహంగిర్, డైరెక్టర్లు పంజాల వెంకటేష్, నోముల వెంకట్‌రెడ్డి, తండ నర్సింహ, పుట్ట నిర్మల, సీఈఓ యాస కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలని పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం అర్ధ వార్షిక మహాజన సభను నిర్వహించారు. రైతులు రుణ మాఫీ కాలేదని ఆందోళన చేశారు. సమావేశంలో



ఆత్మకూరు(ఎం) : మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి

డైరెక్టర్లు పి.యాదలక్ష్మి, జె.కొమురయ్య, బి.అంజయ్య, విద్యాసాగర్‌రెడ్డి, పెంటమ్మ, బాలకొమురయ్య, బక్కయ్య, ఉప్పలయ్య, చిన్న అయిలయ్య, సీఈవో నాగయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ సింగిల్‌విండో కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం సంఘం సర్వసభ్య సమావేశాన్ని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, సీఈఓ ఎరుకల రమేష్, సభ్యులు చెన్నగోని అంజయ్యగౌడ్, బోరెం నర్సిరెడ్డి, దూర్క కృష్ణ, పబ్బతి వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం, బొడ్డు పద్మ, దుబ్బాక శశిధర్‌రెడ్డి, దాడి బాలరాజు, బాతరాజు సాయిలు, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాషాయ జెండాల పంపిణీ

భువనగిరి : పట్టణంలోని సావర్కర్ చౌరస్తా వద్ద భువనగిరి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్సవ సమితి అధ్యక్షుడు రత్నపురం శ్రీశైలం కాషాయ జెండాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, నాయకులు చందా మహేందర్ గుప్తా, మాజీ కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్, నర్సింహ చారి, లక్ష్మణ్, ఉమాశంకర్‌రావు పాల్గొన్నారు.

పాఠశాలపై చర్య తీసుకోవాలి

చౌటుప్పల్ : నిబంధనలు పాటించని పట్టణ కేంద్రంలోని అంబిటస్ పాఠశాలలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రదానకార్యదర్శి దిండు భాస్కర్, వంశీ రాజశేఖర్‌రెడ్డి, కిషోర్, శరత్, వెంకటేష్ ఉన్నారు.

ఘనంగా అల్విదా జుమ్మా

భువనగిరిటౌన్ : రంజాన్ మాసం చివరి శుక్రవారం సందర్భంగా భువనగిరి పట్టణంలోని మసీదుల్లో శుక్రవారం అల్విదా జుమ్మా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వక్ఫ్ బిల్లుకు కేంద్రం చేసిన సవరణలను వ్యతిరేకిస్తూ నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

అడ్డగూడూరు : మండల పరిధిలోని చొల్లరామారం లోని సీతా రాముల ఆలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం ఎస్ఐ నాగరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, భాస్కర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు తోట భాస్కర్‌రెడ్డి కురాకుల జయ్యమ్మ, తోట కృష్ణారెడ్డి, కొమ్మిడి జ్యోతి, సోమ లక్ష్మి నరేందర్ , మనికాంత్ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చలివేంద్రం..

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య కన్వీనర్ పందుల కార్తీక్, మొగుదాల ప్రదీప్, జనగాం నర్సింహ, మొగుదాల సత్తయ్య, మురరిశెట్టి వెంకటయ్య, ఏపూరి సతీష్, ఎండి అక్బర్ అలీ, కొండ శ్రీనివాస్, ఉప్పల నాగరాజు, కొండ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎండిన పంటల పరిశీలన

వలిగొండ : సాగునీరందక పంటు ఎండి నష్టపోయిన రైతులకు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని దుప్పల్లిలో సీపీఐ ఆధ్వర్యంలో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎల్లంకి మహేష్, కట్ల యాదగిరి, అంబటి అంజయ్య ,నరిగె యాదయ్య, మారోజు నరసింహ చారి, కన్న మైన పృథ్వీరాజ్, ఎర్ర కిరణ్, మెట్టు లక్ష్మీనారాయణ, బలగొని రాజు, ఎర్ర వినయ్ పాల్గొన్నారు.

ఉగాది సంబరాల కరపత్రం ఆవిష్కరణ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ఖచ్చీరు వద్ద ఉగాది పండుగ రోజు నిర్వహించనున్న ఉగాది సంబరాల కరపత్రాలను శుక్రవారం స్థానిక శ్రీసీతా రామచంద్రస్వామి దేవాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవస్థాపకుడు ముప్పిడి సైదులుగౌడ్, అధ్యక్షుడు గ్యార కిష్టయ్య , బడుగు బాలరాజు, శ్రీధర్‌బాబు, మల్లేష్ పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని వినతి

భువనగిరి : మండలంలోని అనాజీపురం గ్రామంలో సీసీ రోడ్డు, అండర్ డ్రెయినేజీ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరుతూ శుక్రవారం మాజీ ఉప సర్పంచ్ మైలారం వెంకటేశం ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెలిశాల మురళీ, నాయకులు గోగు శ్రీనివాస్,బోల్లేపల్లి అశోక్, వెంకటేశం, జానకిరామ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

గుండాల : మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలో మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ బడి వద్దు - ప్రభుత్వ బడి ముద్దు అంటూ శుక్రవారం అఖిలపక్షాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌దాస్ యాదగిరి, సత్యనారాయణ, విజయ్ ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

బొమ్మలరామారం : మండల కేంద్రంలో యాదవ సంఘం మండల కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బైరబోయిన రాజు, ఉపాధ్యక్షుడిగా నాయిని భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కర్ణకంటి రాజు, కార్యదర్శిగా మేకల శంకరయ్య, కోశాధికారిగా గూదే బాల్‌రాజ్, కార్యవర్గ సభ్యులుగా దేశబోయిన ఐలయ్య, దాసరి సాయి కుమార్, రాసాల బాల్‌రాజ్, ముక్కెర్ల మధు, ఎల్లంల ప్రేమ్ కుమార్, మల్లేబోయిన మహేష్, అందె మహేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.